రైతు బంధువు సొసైటీ కార్యాలయం ప్రారంభం

సమావేశంలో మాట్లాడుతున్న భరత్‌కుమార్‌రెడ్డి

గూడూరు, జూలై 10: రైతు బంధువు సొసైటీ ద్వారా రైతులు వ్యవసాయంలో అధిక లాభాలు సాధించాలని సొసైటీ చైర్మన్ బీరవెల్లి భరత్‌కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం అయోధ్యపురం రైతు బంధువు సహకార సొసైటీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. సహకార సంఘం ద్వారా రైతులు రుణాలను తీసుకుని సకాలంలో చెల్లించాలన్నారు. సొసైటీ ద్వారా రైతుల్లో ఐక్యతతోపాటు పంటల విషయంలో పరస్పరం అవగాహన వస్తుందని, రానున్న రోజుల్లో డీసీసీబీ ద్వారా రుణం తీసుకుని రైతులకు సబ్సిడీపై ధరలకు యూరియా, విత్తనాలు, పురుగు మందులు, వ్యవసాయ సామగ్రి అందిస్తామని తెలిపారు. డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ చైతన్య, ప్రత్యేక అధికారి రవికుమార్, రైతులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ వినియోగదారుల సదస్సు

డోర్నకల్, జూలై 10 : ఈనెల 12వ తేదీన ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు డోర్నకల్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించనున్నట్లు కురవి ఏడీఈ రమేశ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. డోర్నకల్, కురవి, సీరోలు, గార్ల, కొత్తపేట, విద్యుత్ సబ్ స్టేషన్ వినియోగదారులు రావాలని తెలిపారు. సదస్సుకు టీజీఎన్‌పీడీసీఎల్ చైర్‌పర్సన్ ఎన్‌వీ వేణుగోపాల్‌చారి, కే.రమేశ్ (మెంబర్ టెక్నికల్), ఆర్.చరణ్‌దాసు (మెంబర్ ఫైనాన్స్), ఎన్.నరేందర్ (ఇండిపెండెంట్ మెంబర్) హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు మార్చడం, వోల్టేజీ హెచ్చు తగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసులు మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు తదితరాలపై ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు.

ఐటీడీఏ ముట్టడిని విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న తుడుందెబ్బ మండల అధ్యక్షుడు సువర్ణపాక వెంకటరత్నం

గంగారం, జూలై 10: ఈ నెల 15న ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) ఆధ్వర్యంలో తలపెట్టిన ఏటూరునాగారం ఐటీడీఏ ముట్టడిని విజయవంతం చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు సువర్ణపాక వెంకటరత్నం పిలుపునిచారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. ఏజెన్సీలో 5వ షెడ్యూల్ ప్రకారం 100 శాతం రిజర్వేషన్లు అమలు చేసి, జనరల్ డీఎస్సీని రద్దు చేసి ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ చేపట్టి, జీవో నంబర్ 3ను అమలు చేసి ఆదివాసీలు సాగుచేసుకుంటున్న భూములను హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. కొత్తగూడ తుడుందెబ్బ మండల అధ్యక్షుడు పూనెం సందీప్, ప్రధానకార్యదర్శి మల్లెల సారయ్య, తుర్స కృష్ణ, భూపాల్, సతీష్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ గుమ్ముడూరు గ్రామ కాపురస్తులు శ్రీ తునగర్ ప్రశాంత్, తండ్రి: రమేష్, నివాసం: గ్రామము: స్టేషన్ గుండ్రాతిమడుగు, మండలం కురవి, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 9840/2024, తేది: 22-03-2024, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సముక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికైన ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (5) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, గుమ్ముడూరు, మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని సర్వే నెం. 36 మరియు 36/A, ప్లాట్ నెం. 67, విస్తీర్ణం: 171.50 చ.గ.లు సమము 143.40 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: నరిత గారి స్థలం, పడమర: 33 ఫీట్ల రోడ్డు ఉత్తరం: ప్లాట్ నెం. 66 లోని ఖాళీ స్థలము, దక్షిణం: ప్లాట్ నెం. 68 లోని ఖాళీ స్థలము.

తేదీ: 10-07-2024,

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

విదేశీ చదువులకు దరఖాసుల ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్, జూలై 10: సీఎం ఓవర్సీస్ పథకం కింద మైనార్టీలు విదేశాల్లో పైచదువుల కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి బి.శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోస్ట్ గ్రాడ్యుయేట్, డాక్టర్స్, స్టడీస్ కోసం అమెరికా, లండన్, ఆస్ట్రేలియా కెనడా, సింగపూర్, జర్మనీ దేశాల్లో చదువుకు అర్హులైన వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.5లక్షల్లోపు ఉండాలని, ఆగస్టు 7 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలని, మరింత సమాచారం కోసం 9885983942 నంబరును సంప్రదించాలని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043. NTW-318953

వ్యవసాయ భూమి అమ్మబడును

★12ఎ॥ తరి పొలము, 10ఎ॥ రాగడి, వీటికి నీటి సౌకర్యం కలదు. ముస్త్యాలపల్లి గ్రామం, నడికూడ మం॥, హనుమకొండ జిల్లా. ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908 NTW-323325

PLOT FOR SALE

★1089 గజముల ప్లాట్, సర్వే నెం. 187, L.R.S. కూడా కట్టబడినది. దర్గా గ్రామం, కాజీపేట మండలం, ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908 NTW-323326

నలంద గోల్డెన్ ఆఫర్

★ఓపెన్ 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, PG. అక్టోబర్ పరీక్షల్లో 100% పాస్ గ్యారంటీ, 10th, ఇంటర్ ఫెయిల్ అయితే రీకౌంటింగ్ ద్వారా పాస్. ఫైన్‌తో అడ్మిషన్స్ కలవు. Ph: 8019383310. NT-325878

CHANGE OF NAME

★I, AKKARAJU SAROJINI SWARAJYALAXMI, W/o. AKKARAJU SURYA PRAKASH RAO, R/o. H.No. 13-2-255/1, Mattewada, Warangal, T.S.,-506002, India, have Changed my Surname & Name to KARANAM SAROJINI and solemnly declare. NTW-00

CHANGE OF NAME

★I, LINGAMPALLY MANJULA (New Name), previously called LINGAMPALLI MANJULA (Old Name), and residing at H.No. 2-6-1085, KLN Reddy Colony, Hanamkonda, Hanumakonda District- 506 001, T.S, India, and solemnly declare. NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777557

JANGAON - 9182777565

వేసిన ఏడాదికే కంకర తేలి..

కొత్తగూడ మండలంలో అధ్వానంగా సీసీ రోడ్లు

కొత్తగూడలో కంకర తేలిన ఆశ్రమ ఉన్నత పాఠశాల సీసీ రోడ్డు

కొత్తగూడ, జూలై 10: మండలంలోని రోడ్లు వేసిన ఏడాదికే కంకర తేలి అధ్వానంగా మారాయి. ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి కోట్లాది రూపాయలు కేటాయించగా సీసీ రోడ్లను నాణ్యత లోపంగా నిర్మించారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలో కలెక్టర్ ప్రత్యేక నిధులు, ములుగు ఎమ్మెల్యే సీతక్క కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులే రోడ్లు నిర్మించారు. ఏడాది మాత్రమే గడుస్తుండగా కంకర తేలి కనిపిస్తున్నాయి. క్వాలిటీ కంట్రోల్ అధికారులు నిర్ల క్ష్యం వహించడంతో పనుల్లో నాణ్యత పాటించలేదనే విమర్శలు వస్తున్నాయి. రెడీమిక్స్ లారీలతో తెప్పించి ఒక్కరోజులోనే పని పూర్తి చేయడం వల్ల సీసీ రోడ్లు త్వరగా పాడైపోయాయని స్థానికులు అంటున్నారు. డస్ట్ ఎక్కువగా కలపడం కూడా కారణమని కొందరు చెబుతున్నారు. మిల్లర్‌తో వేసిన రోడ్లు కొంత మెరుగ్గా ఉన్నాయి. రెడీమిక్స్ లారీలతో వేసిన రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల కక్కుర్తి వల్లే రోడ్లు అధ్వానంగా మారాయనే ఆరోపణలు వస్తున్నాయి. 20 ఏళ్ల కింద ఎంచగూడెం, ఓటాయిలో వేసిన సీసీ రోడ్లు చెక్కు చెదరలేదు. ఏడాది క్రితం రూ.14కోట్లతో మండలంలో వేసిన రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వారసత్వ వీఆర్‌ఏలకు నియామక పత్రాలు ఇవ్వాలి

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న వీఆర్‌ఏల వారసులు

తొర్రూరు, జూలై 10: వారసత్వ వీఆర్‌ఏలకు నియామక పత్రాలు ఇవ్వాలని వారసత్వ వీఆర్‌ఏల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డికి సంఘ నాయకులు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో ఉన్న 3,797 మంది 61 ఏళ్లు పైబడిన వీఆర్‌ఏల వారసులకు ప్రభుత్వం వెంటనే నియామకపత్రాలు ఇవ్వాలని కోరారు. సంఘ నాయకుడు కొండ ఉప్పలయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం వీఆర్‌ఏలను రెగ్యులర్ చేస్తూ 3,797 మంది 61 ఏళ్లు పైబడిన వారి వారసులకు ఉద్యోగ నియామకాల కోసం జీవోలు జారీ చేసినట్లు తెలిపారు. ఆ జీవోలపై స్టే ఉన్నందున ఉత్తర్వులు ఇవ్వలేదన్నారు. గత ఏడాది నవంబర్‌లో హైకోర్టు స్టే ఎత్తివేసినందున వెంటనే రాష్ట్రంలో వారసత్వ వీఆర్‌ఏలను నియామకపత్రాలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రశాంత్, యాకన్న, కుమార్, యాకేశ్, అజయ్ పాల్గొన్నారు.

కారు ఢీకొని చిన్నారికి గాయాలు

మహబూబాబాద్ రూరల్, జూలై 10 : కారు ఢీకొని ఓ చిన్నారికి తీవ్రగాయాలైన ఘటన మండల శివారులోని కంబాలపల్లిలో బుధవారం జరిగింది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని సందు సురేష్, సునీత వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు. వారి కుమార్తె చార్లిక రెండో తరగతి చదువుతోంది. బుధవారం ఉదయం పాఠశాలకు అని బ్యాగు వేసుకుని రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తోంది. మానుకోట నుంచి వేగంగా వచ్చిన కారు చిన్నారి బలంగా ఢీకొన్నది. దీంతో చిన్నారికి తల, కాళ్లకు బలంగా గాయాలయ్యాయి. స్థానికులు ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. మధ్యాహ్నం మెరుగైన చికిత్స కోసం చిన్నారిని వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

గుండెపోటుతో బీఆర్ఎస్ నాయకుడు మృతి

భాస్కర్ (ఫైల్)

గార్ల, జూలై 10: గుండెపోటుతో బీఆర్ఎస్ పార్టీ పెద్ద కిష్టాపురం గ్రామ అధ్యక్షుడు భుక్యా భాస్కర్(56) బుధవారం తెల్లవారు జామున మృతిచెందాడు. ఆయన పదేళ్లుగా బీఆర్ఎస్ పార్టీకి ఎనలేని సేవలు అందించారు. అతడికి ఒక కుమారుడు ఉన్నారు. విషయం తెలుసుకున్న పార్టీ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి రమేశ్, పానుగంటి రాధాకృష్ణ, గాజుల గణేశ్, రాజుయాదవ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

భారీగా నల్లబెల్లం, పటిక పట్టివేత

ఐదుగురిపై కేసు నమోదు

వాహనం, నిందితులను చూపుతున్న సీరోలు ఎస్సై

కురవి(సీరోలు), జూలై 10: గుడుంబా తయారీకి ఉపయోగించే 32.5 క్వింటాళ్ల నల్లబెల్లం, 3.5 క్వింటాళ్ల పటికను సీరోలు పోలీసులు, సీసీఎస్ పోలీసులు పట్టుకున్నారు. సీరోలు ఎస్సై విజయ్‌రామ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సీరోలు క్రాస్‌రోడ్డు నేషనల్ హైవే 365పై పోలీసులు మంగళవారం సాయంత్రం వాహన తనిఖీలు చేస్తున్నారు. వాహనాన్ని తనిఖీ చేయగా అందులో నల్లబెల్లం, పటిక బస్తాలు కనిపించాయి. వాహనంలో ఉన్న మాలోత్ రమేశ్, బోడ రాజు, తీరుబిదుల తరుణ్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారించగా మహబూబాబాద్ మండలం వీరారంతండాలో భూక్య రవీందర్, బీబీ నాయక్ తండా పరిధి బోడ తండాకు చెందిన బోడ అనిల్‌కు సరఫరా చేస్తున్నట్లు నిందితులు తెలిపారు. 32 క్వింటాళ్ల నల్లబెల్లం, 3 క్వింటాళ్ల పటికను స్వాధీనం చేసుకున్నారు.

కేసీఆర్ పాలన కోసం ఎదురుచూపు

ఎంపీటీసీలను సన్మానిస్తున్న నాయకులు

గూడూరు, జూలై 10: రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం పదవీకాలం పూర్తి చేసుకున్న ఎంపీటీసీలకు స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసలైన నాయకులు, కార్యకర్తలు పార్టీని వీడలేదన్నారు. పార్టీ తరపున గెలిచి ప్రజలకు సేవలందించిన ఎంపీటీసీలకు అభినందనలు తెలిపారు. మాజీ వైస్ ఎంపీపీ ఆరె వీరన్న, మాజీ ఎంపీటీసీలు బోడ కిషన్, సరితా, నూకల రాధిక, స్వాతి, గుర్రం కవిత, ప్రవల్లిక, ప్రసూన, కో ఆప్షన్ సభ్యుడు రహీంకు సన్మానం చేశారు. నాయకులు మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, ఉపాధ్యక్షుడు కాల్సాని వేణుమాధవరెడ్డి, కఠార్‌సింగ్, వెంకన్న, రామన్న, రాములు, మధ్యా, రవీందర్, యాదగిరి, రవి, రెడ్యా పాల్గొన్నారు.

ముత్యాలమ్మ చెరువు కట్టకు గండి

చెరువు కట్టకు ఏర్పడిన గండి

నర్సింహులపేట, జూలై 10: మండలంలోని పెద్ద నాగారం ముత్యాలమ్మ చెరువు కట్టకు గండి పడింది. గ్రామంలోని బీఎస్ఎన్ఎల్ టవర్ నుంచి సామ్యతండా మీదుగా గోపతండాకు బీటీ రోడ్డు చెరువు కట్ట పైనుంచి వేయాలన్నారు. కాంట్రాక్టర్ నిబంధనలు పాటించకుండా పనులు చేస్తుండడంతో చెరువుకట్టకు గండి పడి ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. కట్టపై కంకర పోసేందుకు కట్ట తవ్వడంతో భారీ వర్షానికి కట్ట నెర్రలు ఏర్పడి గండి పడిందని అంటున్నారు. ఈ చెరువు కింద సుమారు 130 ఎకరాలు సాగవుతోంది. భారీ వర్షాలు కురిసి చెరువు నిండితే కట్ట తెగే ప్రమాదం ఉంది. చిన్న గుంత మాత్రమే పడిందని, చెరువు కట్టకు ఎలాంటి ప్రమాదం లేదని, అవసరమైతే కాంట్రాక్టర్‌తో మాట్లాడి మట్టిపోయిస్తామని ఇరిగేషన్ డీఈ రాజ్‌కుమార్ తెలిపారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈవో

డోర్నకల్, జూలై 10: విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని డీఈవో రామారావు అన్నారు. బుధవారం సీరోలు మండలం మన్నెగూడెం జడ్పీహెచ్ఎస్‌ను డీఈవో సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలు పాఠశాలకు వచ్చేలా చేయాలన్నారు. కొందరు ఉపాధ్యాయులు పుట్టినరోజు ఆలయాలకు వెళ్లకుండా పాఠశాలలో పులిహోర, స్వీట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్లానింగ్ మాజీ కో ఆర్డినేటర్ విత్తనాల సుధాకర్, ఎంఎన్‌వో లక్ష్మి, కాంప్లెక్స్ హెచ్ఎం రుక్మాంగధరావు, జిల్లా సైన్స్ ఆఫీసర్ అప్పారావు పాల్గొన్నారు.

దుష్ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

ఎస్సైకి వినతిపత్రం అందజేస్తున్న గోశాల నిర్వాహకులు

తొర్రూరు, జూలై 10: స్థానిక గోశాలపై దుష్ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శ్రీ గోపాల గోవర్ధన గో సంరక్షణ శాఖ అధ్యక్షుడు పెరుమాండ్ల చక్రపాణి, ప్రధాన కార్యదర్శి మచ్చ సోమయ్య బుధవారం ఎస్సై జగదీశ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానికంగా పదహారేళ్ల క్రితం గోశాల స్థాపించి కబేలాలకు తరలిస్తున్న గోవులను పోలీసులు పట్టుకుని తమ గోశాలలో సంరక్షిస్తున్నట్లు తెలిపారు. మూడున్నరేళ్లుగా గోశాల లెక్కలు, గోవులను రైతులకు సంబంధించిన భూమి పత్రాలు, ఆధార్ కార్డులు ట్రస్ట్ నిర్వాహకుల వద్ద ఉందని, ట్రస్ట్ నిబంధనలను అనుసరించి నడుస్తోందని చెప్పారు. కానీ గుమ్మడవెల్లి శ్రీనివాస్ తమపై వ్యక్తిగత విమర్శలు చేస్తూ అసత్య ఆరోపణలు చేస్తూ, గోశాల వద్ద గెస్ట్‌హౌస్ ముందు టెంట్లు వేసి ఆందోళన చేస్తున్నారని తెలిపారు. అతడిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. గౌరవ సలహాదారు చలువాది సత్యనారాయణ, గోశాల కోశాధికారి మచ్చ సురేశ్ పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

నిరసన తెలుపుతున్న నాయకులు

కురవి, జూలై 10: వర్షాలకు బురదమయమవుతున్న రోడ్లను మరమ్మతులు చేయాలని న్యూడెమోక్రసీ కురవి సబ్ డివిజన్ సహాయ కార్యదర్శి సామ పాపయ్య డిమాండ్ చేశారు. బంచరాయితండాలో తండా నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ వరకు వేసిన మట్టి రోడ్డు బురదమయం కాగా బుధవారం పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయబావుల వద్దకు పనుల కోసం వెళ్తున్న రైతులు బురదలో జారిపడుతున్నారని తెలిపారు. లచ్చిరాం, హాప్లూ, హర్జ, పూనం, ఈర్య, చందు, రామారావు, బిమ్జూ, మోహన్, కేత, నరేష్ పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో గంజాయి ముఠా

మహబూబాబాద్ రూరల్, జూలై 10 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి మానుకోటకు తరలిస్తున్న గంజాయి ముఠా పోలీసుల అదుపులో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. బుధవారం మండలంలోని గాంధీపురం క్రాస్‌రోడ్డు వద్ద రూరల్ పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. మానుకోట వైపుగా వస్తున్న ఓ కారును తనిఖీ చేయగా అందులో సుమారుగా 40 క్వింటాళ్ల గంజాయి ఉందని, కారు, నిందితులను అదుపులోకి తీసుకుని పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నట్లు తెలిసింది.

'అనుమతి ఉన్న తరగతులే నిర్వహించాలి'

బయ్యారం, జూలై 10: అనుమతులు ఉన్న తరగతులే నిర్వహించాలని ఎంఈవో పూల్‌చంద్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలో మోడల్ స్కూల్, అక్షర స్కూల్, బ్రిలియంట్ స్కూల్, న్యూ ఆక్స్‌ఫర్డ్ స్కూల్, నిర్మల్ స్కూల్‌కు ఏడో తరగతి వరకు మాత్రమే అనుమతులు ఉన్నాయని వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అదనపు తరగతులకు ప్రవేశాలు తీసుకుంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

చెరువు కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

గార్ల, జూలై 10: గార్ల పెద్ద చెరువు కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు బుధవారం తహసీల్దార్ రవీందర్, ఎంపీవో రజినీకి వినతిపత్రం అందజేశారు. పెద్దచెరువు శిఖం భూమిని కబ్జాదారులు పట్టాలు చేయించుకుని సాగుచేస్తున్నట్లు తెలిపారు. చెరువు శిఖం భూమిని సర్వే చేయించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు యలమంచిలి వెంకటేశ్వరరావు, గుండెబోయిన నాగమణి, జంపాల శ్రీను, రాము, దేవా పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

డోర్నకల్, జూలై 10: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. బుధవారం డోర్నకల్ మున్సిపాలిటీ పరిధి శాంతినగర్ 15వ వార్డులో దోమల లార్వా నివారణ మందు స్ప్రే చేయించారు. ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మున్సిపల్ కమిషనర్ నరేశ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కాలా యశోధర్ జైన్ పాల్గొన్నారు.

ఆశవర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

నర్సింహులపేట/పెద్దవంగర, జూలై 10: తమ సమస్యలను పరిష్కరించాలని ఆశ కార్యకర్తలు డిమాండ్ చేశారు. బుధవారం నర్సింహులపేట తహసీల్దార్ కార్యాలయం, పెద్దవంగర తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పలు డిమాండ్లతో వినతిపత్రాలను తహసీల్దార్ కార్యాయాల్లో అందించారు. ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ పెరుగుతున్న ధరల ప్రకారం తమ పారితోషికాన్ని రూ.18వేలకు పెంచాలన్నారు. జ్యోతి శ్రీలత, శోభ, ఉమ, సునిత, స్వరూప, పద్మ, రమాదేవి, ఉపేంద్ర, రేఖబాయి, సుజాత, వి.సంధ్యారాణి, కే.ఝాన్సీ, టి.సరళ, ఎం.యాకలక్ష్మి, సీహెచ్.ఇందిర, టి.విజయలక్ష్మి, జి.ఆండాలు, ఎం.నీలవేణి, చంద్రకళ, యాదమ్మ పాల్గొన్నారు.

నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలి

దంతాలపల్లి, జూలై 10: డీఎస్సీ పరీక్ష వాయిదా వేయాలని కోరుతూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న నిరుద్యోగులను పోలీసులు కొట్టి అదుపులోకి తీసుకోవడం సిగ్గుచేటని నిరుద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ పంతం విజయేందర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో నిరుద్యోగులను భయపెట్టాలని చూస్తే మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వం నిరుద్యోగులకు క్షమాపణ చెప్పి, డీఎస్సీ వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. వెంకన్న, శ్యామ్, శ్రీను, రమేశ్, సురేశ్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు రెడ్యా పరామర్శ

చిన్నగూడూరు/దంతాలపల్లి, జూలై 10: మృతుల కుటుంబాలను డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ బుధవారం పరామర్శించారు. చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లికి చెందిన గంగరబోయిన భద్రమ్మ (వీఆర్ఏ) అనారోగ్యంతో బుధవారం మృతి చెందగా ఆమె పార్థివ దేహం వద్ద నివాళులు అర్పించారు. మైనార్టీ జిల్లా నాయకుడు ఆయూబ్‌పాషా, బీఆర్ఎస్ స్థానిక నాయకులు ఉన్నారు. దంతాలపల్లి మండలం దాట్లకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు కొండా బుచ్చయ్య తల్లి కొండా సోమక్క అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొండా రాఘవులు, కృష్ణయ్య పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

చిన్నగూడూరు, జూలై 10: నియోజకవర్గ యువ నాయకులు, మాజీ ఎమ్మెల్యే రెడ్యా తనయుడు డీఎస్ రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా మండలంలోని ఉగ్గంపల్లిలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు బుధవారం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు దుండి మురళి ఆధ్వర్యంలో హనుమకొండ సహృదయ వృద్ధ అనాథాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

దంతాలపల్లి, జూలై 10: మండలంలోని బీరిశెట్టిగూడేనికి చెందిన పగిండ్ల కుమార్ కుటుంబం ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైంది. కుమార్ మృతిచెందగా భార్య మంజుల, కూతురు అంజలి దవాఖానలో చికిత్సపొందుతోంది. బుధవారం గ్రామానికి చెందిన బొమ్మగాని మోహ